# ఏది నిజం? ★

రచన :
శ్రీ యన్నంరెడ్డి వెంకటరెడ్డి.

"నిజమా!" అన్నాడా వార్త నమ్మలేనట్లుగా!

"నిజమేరా! ఏం? నమ్మకం లేదా నా మాట మీద..."

'అబ్బే! అలా అని కాదురా. ఫస్ట్ అని ఓసారి గుర్తు కొచ్చిందంతే.'

"సరే - అలా అయితే, ఓ స్నేహితుడిగా నీ దగ్గిర కొచ్చాను - ఓ స్నేహితుడి పరిస్థితిని తెలియచేయడానికి..."

"రామూ! ఏమిట్రా నీ వంటున్నది?"

"ఉన్న మాటేరా"

"ఐతే పద" టిఫినయినా చేయకుండా, షర్టు వేసుకుని, తల దువ్వుకుని బయల్దేరేడు శంకర్.

"శంకర్! నిన్న సంజీవిని చూసేవా?" రాము అన్నాడు.

"లేదు" శంకర్ అన్నాడు.

"వాడు చచ్చిపోయేడని తెలియగానే నాకు చాలా బాధేసిందిరా!"

"మరి వేయదు. కలిసి పన్చేసిన కొలీగ్ పోయేడంటే ఎవరి కుండదురా బాధ..." విచారంతో అన్నాడు.

"ఏం చేస్తాం, చావ వలసిన వయసు కాదు. ఐనా, చావుకు లేతా, ముదురూ ఏమిటి?"

"ఔనౌను" అంటుండగానే రిక్షా కె. జి. హెచ్. ముందాగింది.

గబగబా సంజీవి వుండే వార్డులోకి వెళ్ళారు. శంకర్ ఆతృతగా చూసేడు వార్డునంతా!

అటుగా వెళ్తోన్న సిస్టర్ని ఆపి, "సిస్టర్, ఇక్కడ సంజీవి అనే పేషెంటు చచ్చిపోయేడా?"

అన్నాడు శంకర్. ఆ మాటకా సిస్టర్ చిన్నగా నవ్వి- "ఆయన చచ్చిపోలేదు. మీ కెవరో రాంగ్ యిన్ఫర్మేషన్ యిచ్చుంటారు. ఆయన్ని నిన్ననే డిస్చార్జి చేసేరు." అంది.

రాము, శంకర్ కేసి చూసి భావగర్భితంగా నవ్వేడు.

ఎలాగయితేనేమి రాము, శంకర్ని ఫూల్ చేసేడు! శంకర్ ఫూల్ కాబడ్డాడు!

* * *

ఆఫీసులో-

"శంకర్! యివ్వాళ సేలరీ తీసుకొన్నావా?"

"లేదు. సెకెండ్కి కదా మన కిచ్చేది"

"ఔననుకో, కానీ, యివ్వాళే యిస్తున్నారు, వెళ్ళి తీసుకో..." అన్నాడు యల్డీసి లోగనాధం 'పైపు కొడుతోన్న సుందరి అందాలను పరికిస్తూ.

అది గ్రహించిన దానిలా ఆమె చిన్నగా నవ్వింది.

శంకర్ మేనేజర్ రూమ్కేసి అడుగులు వేసేడు.

రాము వారిద్దామనుకునేంతలోనే శంకర్ రూమ్లో కెళ్ళి పోయేడు. తిరిగి శంకర్ రాకతో ఆఫీసు ఘొల్లుమంది. శంకర్ ఫేమ్ అయేడు. దాని తాలూకు బాధ అతని గుండెల్ని పిండుతోంది. ఆలోచనల్లో చిక్కి-

పోయేడు. రాము పలకరించేంత వరకూ అలాగే వుండి పోయేడు.

"శంకర్! ఇవ్వాళ ఫస్ట్ అని తెలిసి కూడా అలా ఫూల్ అవుతావేరా?"

"అవును! అవక తప్పదు. సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం యిలాగే జరిగింది. నేను యిక్కడే పజ్జేస్తున్నాను. మా అమ్మకు సీరియస్‌గా వుందని ఫస్ట్ రోజునే టెలిగ్రాం వచ్చింది. అది నా స్నేహితుడే యిచ్చింది. మాది రాజగోపాలపురం. మా యింటికి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ, విద్యాసాగరనే మా స్నేహితుడే యిస్తాడు. వాడూ, నేనూ యింటర్ వరకూ చదువుకున్నాము. ఈ టెలిగ్రాం వాడే యిచ్చాడు కనుక నాకు అనుమానం వేసింది. నన్ను ఫూల్ చేద్దామనుకుంటున్నాడని కానీ, నేనూహించింది తప్పు. మా అమ్మ పోయిందని నాలుగురోజుల తర్వాత ఓ వుత్తరం నన్ను చేరింది. అందులో ఏముందో తెలుసా!" అని కంట తడి తుడుచుకుని "ఇక్కడ నీ రాక కోసం ఎదురు చూసేము. కానీ, నీవు రాలేదు. ఎంత పనుల్లో తలమునకలయితే మాత్రం కన్న తల్లి కడ చూపుకు దూరమవుతావా? అప్పుడు జరిగిన ఆ చిన్న ఘర్షణకే యింత పట్టింపులా? మా అమ్మ నీవు రాకపోవటంతో ఎంత దుఃఖ భారంతో మమ్మల్ని విడిచి వెళ్ళిందో తెలుసా? యిలా రాసుంది."

అసలా వార్త నిజం అవుతుందనే ఊహించని నాకు నిజగా షాక్‌లా తగిలింది.

అప్పటినుంచీ, యిప్పటి వరకూ నాకు నమ్మకం కలిగించక పోయినా నమ్ముతూ ఫూలవుతూ వుంటాను. కోరి నేను ఫూల్ నయాను అవుతాను.

---

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రము బాధ్యులుకాదు. —సంపాదకుడు.

---

ఎల్లప్పుడూ "జీబ్రా" బనియన్లనే ఉపయోగించండి!!

Always use Zeebra BANIANS

ఎందుకనగా...

అవి, కరెక్ట్‌సైజు, చక్కని అల్లిక, దీర్ఘకాలమన్నిక.

మా తయారింపులు:—

- ఫాంటా
- రాజు
- జీబ్రా
- జుల్లీట్

: తయారించువారు :

TEL: "ZEEBRA" PHONE: 21686

Zeebra Hosieries

LAKHSMINAGAR MAIN ROAD :: TIRUPUR-638 602